మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 112 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | మంగళవారం 22 ఏప్రిల్ 2025 | వెల : 2-00

# మోదీ పర్యటనకు భారీ ఏర్పాట్లు

- సభా ప్రాంగణానికొచ్చే రోడ్లకు మెరుగులు
- ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు
- సభికులకు అల్పాహారం, తాగునీరు, మజ్జిగ
- పండ్లు, భోజనం.. 10 పార్కింగ్ స్థలాలు
- 29వ తేదీ నాటికి మొత్తం ఏర్పాట్లు పూర్తి
- మే 2న అమరావతికి ప్రధాని శంకుస్థాపన
- ఏర్పాట్లపై మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష



**స్వర్ణసాగరం అమరావతి**

ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడా పొరపాట్లకు తావు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. మే 2వ తేదీన రాజధాని అమరావతి శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పర్యటన ఏర్పాట్ల నిమిత్తం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సోమవారం విజయవాడలోని జల వనరుల శాఖ రైతు శిక్షణా కేంద్రంలో సమావేశమైంది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. ప్రధాని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ముఖ్యంగా ఆహారం, తాగునీరు వంటి వసతుల కల్పనలో ఏ మాత్రం రాజీపడరాదని అధికారులకు స్పష్టం చేశారు. ప్రధాని సభా ప్రాంగణానికి చేరుకునే రహదారులను మెరుగుపరచాలని సూచించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ... ప్రధాని పర్యటన రోజు ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలని పోలీసుల అధికారులను ఆదేశించారు. గ్రామీణ రహదారులు అయినందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గతంలో చిలకలూరిపేట, విశాఖపట్నంలో ప్రధాని పర్యటన సందర్భంగా జరిగిన – మిగతా3లో



## ఇప్పటికే అలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్నాం

- ఇప్పుడు ఆదేశాలు ఇవ్వాలా?
- పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని కోరుతూ సుప్రీంలో పిటిషన్
- ఇప్పటికే కార్య నిర్వాహక వ్యవస్థలో జోక్యం చేసుకుంటున్నామనే ఆరోపణలు ఎదుర్కొంటున్నాం

2



## రూ. 500 నోట్లపై కీలక అప్ డేట్

- ప్రస్తుతం టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందింది
- ఈ అభివృద్ధి చెందిన టెక్నాలజీని మానవాళి మంచికి వినియోగిస్తే మంచిదే
- సరికొత్త టెక్నాలజీ వినియోగించి రూ.500 దొంగ నోట్లు చెలామణిలోకి
- కేంద్ర హోం మంత్రిత్వ శాఖ హెచ్చరికలు జారీ

2

## ఏపీ సిట్ అధికారుల అదుపులో రాజ్ కేసిరెడ్డి



- సిట్ విచారణకు హాజరయ్యేందుకు దుబాయ్ నుంచి హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు.
- ఈ క్రమంలో రాజ్ కేసిరెడ్డిని ఏపీ సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.
- సిట్ విచారణకు హాజరవుతున్న నేపథ్యంలో రాజ్ కేసిరెడ్డి ఓ ఆడియోని విడుదల

3

## రేపు పదో తరగతి ఫలితాలు

- ఉదయం 10 గంటలకు విడుదల

**స్వర్ణసాగరం అమరావతి**

పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు బుధవారం ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్మీడియట్ ఫలితాలు కూడా టెన్త్ ఫలితాలతో పాటే విడుదల చేస్తామన్నారు. అలాగే మనమిత్ర వాట్సాప్, లీప్ మొబైల్ యాప్‌లలో అందుబాటులో ఉంటాయన్నారు. **9552300009** నంబరుకు హాయ్ అని మెసేజ్ చేసి, విద్యా సేవల ఆప్షన్ ద్వారా ఫలితాలను పీడీఎఫ్ కాపీ రూపంలో పొందవచ్చన్నారు. అధికారిక https:// bse.ap.gov.in, https://apopenschool.ap.gov.inవెబ్‌సైట్లు, 'మన మిత్ర' (వాట్సాప్), LEAP మొబైల్ యాప్‌లలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

## 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి

- 202 మీటర్లు పూర్తైన డయాఫ్రమ్ వాల్
- మీడియాతో జన వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- కొత్తగా డయా ఫ్రమ్ వాల్ నిర్మాణ పనులను 990 కోట్లతో జనవరి 18న మొదలుపెట్టాం
- ఏప్రిల్ 30 కల్లా మూడవ కట్టర్ కూడా అందుబాటులోకి రానుంది

**స్వర్ణసాగరం రాజమండ్రి**

పోలవరం ప్రాజెక్టు పనులను 2027 చివరి నాటికి పూర్తి చేస్తామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం రాజమండ్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ కు సంబంధించి ఇప్పటివరకు 202 మీటర్ల నిర్మాణం పూర్తయినట్లు డయాఫ్రం వాల్ జగన్ పాలనలో విధ్వంసానికి గురికాగా నేడు కూటమి ప్రభుత్వంలో నిర్మాణం దశగా పనులు - మిగతా3లో






## భారతీయుల పట్ల ఆయనకున్న ప్రేమ ఎల్లప్పుడూ గుర్తుండిపోతుంది

- పోప్ మరణ వార్త తీవ్ర బాధను కలిగించింది
- పోప్.. చిన్నప్పటి నుంచీ ఆయన ప్రభువైన క్రీస్తు ఆదర్శాలను సాకారం చేసుకోవడానికి తనను తాను అంకితం చేసుకున్నారు
- పేదలు, అణగారిన వర్గాలకు ఎంతో శ్రద్ధగా సేవ చేశారు.
- పోప్ మృతికి ప్రధాని సంతాపం

## కాకాణికి లభించని ఊరట



- అరెస్టు నుంచి రక్షణకు హైకోర్టు నిరాకరణ
- ఎస్సీ, ఎస్టీ కేసుల్లో ముందస్తు బెయిల్
- విచారణ పరిధి తేల్చే వ్యవహారం ధర్మాసనానికి
- ఫైలు సీజే ముందుంచాలని రిజిస్ట్రీకి ఆదేశం

**స్వర్ణసాగరం అమరావతి**

ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అరెస్టు నుంచి రక్షణ కల్పించేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ చట్ట నిబంధనలకు అనుగుణంగా నమోదైన కేసుల్లో ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ పరిధిని తేల్చే వ్యవహారాన్ని ధర్మాసనానికి అప్పగిస్తూ న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు సోమవారం కీలక ఉత్తర్వులు ఇచ్చారు. బెంచ్ ఏర్పాటుపై తగిన నిర్ణయం తీసుకునేందుకు ఫైలును ప్రధాన న్యాయమూర్తి (సీజే) ముందు ఉంచాలని రిజిస్ట్రీని ఆదేశించారు. అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వాలన్న కాకాణి తరఫు న్యాయవాది అభ్యర్థనను తోసిపుచ్చారు. విచారణ పరిధి తేల్చే వ్యవహారాన్ని ధర్మాసనానికి అప్పగించాక ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులూ ఇవ్వలేనని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం వరదాపురం గ్రామపరిధిలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అక్రమంగా క్వార్ట్జ్ ఖనిజాన్ని తవ్వి తరలించారని జిల్లా మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బాలాజీనాయక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ ఏడాది ఫిబ్రవరి 16న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీతో పాటు పలు సెక్షన్ల కింద పొదలకూరు పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ కాకాణి పిటిషన్ వేశారు. చిలకలూరిపేట నియోజకవర్గం టీడీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జి పిల్లి కోటి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, బీఎన్ఎస్ సెక్షన్ల కింద పెట్టిన కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ విడదల రజని పిటిషన్ దాఖలు చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కేసులలో మందస్తు బెయిల్ కోరుతూ మరికొందరు పిటిషన్లు వేశారు. ఎస్సీ, ఎస్టీ చట్టంలోని నిబంధనల కింద కేసులు నమోదైనప్పుడు ముందస్తు బెయిల్ కోసం ముందుగా సంబంధిత ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టును ఆశ్రయించాలని హైకోర్టు సింగిల్ జడ్జి గతంలో తీర్పు ఇచ్చారు. అయితే నేరుగా హైకోర్టును ఆశ్రయించవచ్చంటూ కాకాణి, రజని, మరికొందరు పిటిషనర్లు వాదనలు వినిపించారు. ఈ వ్యవహారంపై ఇటీవల విచారణ జరిపిన న్యాయమూర్తి తీర్పు రిజర్వ్ చేశారు. తాజాగా ఈ అంశాన్ని ధర్మాసనానికి అప్పగించారు..

## ఏఐతో భారీ నిరుద్యోగం తప్పదు

- ఏఐ వల్ల ఉద్యోగాలకు పెను ముప్పు: గేట్స్, ఒబామా ఆందోళన
- ఇది గత శతాబ్దంలో చూడని మార్పుగా అభివర్ణన
- వైద్యులు, టీచర్ల వంటి మేధస్సు ఏఐతో సులభంగా లభ్యం: గేట్స్
- అన్ని రంగాలపై ఏఐ ప్రభావం, కోడింగ్ ఉద్యోగాలకూ ప్రమాదం: ఒబామా
- జీవనోపాధి మార్గాలపై పునరాలోచన తప్పనిసరి అని వెల్లడి

2



స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No: APTEL/2020/1596



# ఎమ్మెల్సీ అనంతబాబుకు ఉచ్చు

**కాకినాడ :** తన దగ్గర కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న దళిత కారు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం ను హత్య చేసి ఆపై డోర్ డెలివరీ చేసిన సంఘటన పై ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.. దీనిపై తమకు ఇంకా సరైన న్యాయం జరగలేదంటూ మృతుడి కుటుంబికులు ఎన్నికలకు ముందు చంద్రబాబును కలిసి విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దీనిపై న్యాయ విచారణ చేపట్టి న్యాయం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు ఏపీ ప్రభుత్వం ఈ సంఘటనపై న్యాయ విచారణకు ఆదేశించింది.. కాకినాడకు చెందిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం రంపచోడవరంకు చెందిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దగ్గర కారు డ్రైవర్‌గా పనిచేసేవాడు.. చాలా కాలంగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం మానేశాడు.. ఇదిలా ఉంటే 2022 మే 19న ఇంటి నుంచి వెళ్లిన సుబ్రహ్మణ్యం తిరిగి రాలేదు. అయితే తెల్లవారు జామున ఓ కారులో గుర్తు తెలియని వ్యక్తి సుబ్రహ్మణ్యం మృతదేహం తీసుకొచ్చి వదిలి వెళ్లిపోయాడు. ఈ సంఘటన అప్పట్లో తీవ్ర సంచలనం రేకెత్తించింది. దళిత సంఘాలు పెద్ద ఎత్తున నిరసనకు దిగాయి.. అయితే వైసీపీ ప్రభుత్వం నిందితున్ని కాపాడుతోందని ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి.. ఈక్రమంలోనే అత్యంత దారుణంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు పై కాకినాడ జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే అప్పట్లో పోలీసుల వైఖరిపై తీవ్రస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. ఎట్టకేలకు ఎమ్మెల్సీ అనంతబాబును అరెస్ట్‌చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు పోలీసులు.. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ అలియాస్ అనంత బాబు డోర్ డెలివరీ కేసులో



న్యాయ విచారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈ న్యాయ విచారణలో ప్రాసిక్యూషన్ కు సహాయం చేయడానికి ప్రత్యేక న్యాయవాదిగా ప్రముఖ సీనియర్ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మెంబర్ మరియు మానవ హక్కుల రక్షణ కోసం సుదీర్ఘంగా పోరాటం చేస్తున్న ముప్పాళ్ళ సుబ్బారావును నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 538 ని విడుదల చేసింది. దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి ముప్పాళ్ళ సుబ్బారావు అండగా నిలిచారు. వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి న్యాయస్థానాల్లో పోరాటం చేసేందుకు నేనున్నానంటూ నిలబడ్డారు. ముప్పాళ్ళ సుబ్బారావు మడమతిప్పని పోరాటం వల్ల ఎమ్మెల్సీ అనంత బాబుకు స్థానిక న్యాయస్థానాల్లో బెయిల్ లభించలేదు. చివరికి సుప్రీంకోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ప్రస్తుతం అనంత బాబు బెయిల్ పై ఉన్నారు. దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితులు తప్పించుకునే విధంగా పోలీసులు చార్జిషీట్ రూపకల్పన చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.. హత్య సంఘటన అనంతరం 88 రోజులకు దాఖలు చేసిన చార్జిషీట్‌ను అప్పట్లో న్యాయ స్థానం తిరస్కరించింది. అందులో సాంకేతి ఆధారాలు, నిందితుల కదలికలు తదితర అంశాలు లేకుండా చార్జిషీట్‌లో లేకపోవడమే తిరస్కరణకు కారణమని బాధితుల తరపున వాదించిన న్యాయవాది సుబ్బారావు వెల్లడించారు. 2023 ఏ?రపిల్ 14న అనుబంధ చార్జిషీట్‌ను వేశారు. గడువులో దాఖలు చేయకుండా నిందితుడుకు బెయిల్ వచ్చేవిధంగా అప్పటి ఎస్పీ, డీఎస్పీ ఆలస్యం చేశారని విమర్శలున్నాయి.. అప్పట్లో తానే హత్యచేశానని విచారణలో ఎమ్మెల్సీ అనంతబాబు అంగీకరించినట్లు మీడియా సమావేశంలో ఎస్పీ వెల్లడించారు కూడా.. చార్జిషీట్ ఆలస్యం వల్లనే మధ్యంతర బెయిల్ వచ్చిందని దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి. అయితే మృతుడి తల్లితండ్రులు నూకాలమ్మ,సత్యనారాయణలు మాత్రం మూడేళ్లుగా న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ కేసును రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాధితులకు న్యాయం జరిగేలా విచారణకు ఆదేశిస్తారని భావిస్తూ వచ్చారు. సరిగ్గా ఇప్పుడు అదే జరిగింది. తీవ్ర సంచలనం సృష్టించిన ఈ కేసులో ప్రత్యేక కౌన్సిల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక న్యాయవాదిగా మంచి ట్రాక్ రికార్డు కలిగిన ముప్పాళ్ళ సుబ్బారావును ఈ కేసులో సహాయం చేయడానికి ప్రత్యేక న్యాయవాదిగా నియమించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఎమ్మెల్సీ అనంత బాబు కేసులో న్యాయం గెలుస్తుందన్న నమ్మకం ఇప్పుడు వీధి సుబ్రహ్మణ్యం కుటుంబంతో పాటు దళితుల్లోనూ కలుగుతోందంటున్నారు..

# మోదీ పర్యటనకు భారీ ఏర్పాట్లు

-మొదటిపేజీ తరువాయి

చిన్న చిన్న పొరపాట్లు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. మోదీ సభను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం ప్రధాని మోదీ మే 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని సీఎస్ విజయానంద్ తెలిపారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో రాష్ట్ర సచివాలయం సమీపంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారని, అక్కడి నుంచి రోడ్డు షో ద్వారా సచివాలయం వెనుక వైపు గల ప్రధాన వేదిక వద్దకు చేరుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి విధులు కేటాయించిన అధికారులు తమ బృందాలతో కలసి అప్పగించిన పనులు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఏర్పాట్లలో ఇతర ఏ విధమైన సమస్యలున్నా నోడల్ అధికారి వీరపాండ్యన్‌తో సమన్వయం చేసుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రధాని కార్యక్రమాల పర్యవేక్షణ నోడల్ అధికారి వీరపాండ్యన్ ప్రజెంటేషన్ ద్వారా పర్యటన ఏర్పాట్లను వివరిస్తూ ప్రధాని షెడ్యూల్‌ను ప్రకటించారు. రెండు గంటల పాటు సాగే ప్రధాని పర్యటనకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.



### 10 పార్కింగ్ స్థలాలు

ప్రధాని పర్యటనకు సంబ ంధించి 10 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి అక్కడ తాగునీరు తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు వీరపాండ్యన్ తెలిపారు. వీవీఐపీలకు కరకట్ట, సీడ్‌యాక్సిస్ రోడ్లను ప్రత్యేకంగా కేటాయించనున్నట్లు తెలిపారు. సామాన్య ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేందుక వీలుగా విజయవాడ నుంచి మరో రెండు రూట్లు, గుంటూరు నుంచి నాలుగు రూట్లు, మరికొన్ని తాత్కాలిక రూట్లను కూడా ట్రాఫిక్‌కు అంతరాయాలు లేకుండా సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయా రోడ్లన్నీ గుంతలులు లేకుండా తీర్చిదిద్దాలని ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు. వివిధ జిల్లాల నుంచి సభకు తీసుకొచ్చే వారందరికీ అల్పాహారం, తాగునీరు, మజ్జిగ, పండ్లు, భోజనం వంటివి పంపిణీ చేయాలని సంబంధిత ఇన్‌చార్జులకు సూచించారు. ఈ విషయంలో రాజీపడొద్దని, ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ నెల 29వ తేదీ సాయంత్రానికి మొత్తం ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. 30 తేదీన రిహార్సల్ ఉంటుందని, తదుపరి ఎస్పీజీ రిహార్సల్స్ ఉంటాయని తెలిపారు. ఏర్పాట్లకు సంబంధించి ఆయా అధికారులు ప్రతిరోజు సాయంత్రం 4 గంటలకు డైలీ నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జీఏడీ ముఖ్యకార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, మున్సిపల్‌శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్ మధుసూధన్‌రెడ్డి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లు లక్ష్మీశ, బాలాజీ, నాగలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు

## భూ రిజిస్ట్రేషన్ల ఆదాయానికి గండి

-మొదటిపేజీ తరువాయి

ఆదాయ లక్ష్యాన్ని చేరుకోలేక పోయాయి.

**తగ్గిన డాక్యుమెంటు రిజిస్ట్రేషన్లు**

విజయనగరం జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో అన్ని రకాల డాక్యుమెంటు రిజిస్ట్రేషన్లు 75,494 వరకు జరగ్గా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 71,977 జరిగాయి. గత ఏడాదితో పోల్చిచూస్తే 3,517 వరకు రిజిస్ట్రేషన్లు తగ్గాయి. పార్వతీపురం మన్యం జిల్లాలో 2023-24లో 18,462 డాక్యుమెంటు రిజిస్ట్రేషన్లు జరగ్గా 2024-25లో 18,202 వరకు జరిగాయి. ఇక్కడ గత ఏడాదితో పోలిస్తే 260 వరకు రిజిస్ట్రేషన్లు తగ్గాయి.

**మరింత మెరుగైన సేవలు**

రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి తీసుకురావడంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతున్నాయి. దీనిపై ప్రజల్లో స్పందన పెరుగుతుంది. కార్యాలయాల్లో రద్దీ తగ్గి రిజిస్ట్రేషన్ పనులు త్వరగా పూర్తవుతాయి. సిబ్బందిపై ఒత్తిడి, దళారుల ప్రభావం తగ్గుతుంది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ల ఆదాయం మరింత పెంపునకు కృషి చేస్తున్నాం.

# జూన్ 12 నాటికి 3 లక్షల గృహప్రవేశాలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి సర్కారు ఏర్పాటై.. మరికొన్ని రోజుల్లో ఏడాది పూర్తి కానుంది. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని రేంజులో ఘన విజయం అందుకుంది ఎన్డీఏ కూటమి. మొత్తం 175 స్థానాలకు గానూ.. 164 చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో తిరుగులేని మెజారిటీతో టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, మంత్రులుగా నారా లోకేష్ సహా కీలక నేతలు ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలో జరిగిన ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరి వచ్చే జూన్ 12తో ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఎన్డీఏ కూటమి సర్కారు ఏడాది పాలన పూర్తైన సందర్భంగా కొత్తగా నిర్మించిన 3 లక్షల ఇళ్లను ప్రారంభించి.. గృహప్రవేశాలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు జూన్ 12వ తేదీని ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. మూడు లక్షల మంది పేదలకు ఇళ్లను అందించి.. అదేరోజు వారితో గృహప్రవేశాలు చేయించేలా ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూన్ 12 వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మూడు లక్షల ఇళ్లల్లో ఇప్పటి వరకూ 1.70 లక్షలు పూర్తికాగా.. మరో 60 వేల ఇళ్లు తుది దశలో ఉన్నాయి. గడువులోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించేందుకు ప్రభుత్వం అదనపు సాయం కూడా అందిస్తున్న విషయం తెలిసిందే.బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు రూ.50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు సాయం అందిస్తున్నారు. గడువులోగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేయించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ (హౌసింగ్) అజయ్ జైన్ జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై ప్రతిరోజూ జిల్లా కలెక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిత్యం సమీక్షిస్తున్నారు. పనులను గడువులోగా పూర్తి చేసేలా సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

## మోదీ పర్యటనతో అమరావతి పనులు ఊపందుకుంటాయి

-మొదటిపేజీ తరువాయి

పురపాలకశాఖ మంత్రి నారాయణ తెలిపారు. వేదికపై మోదీ గంటపాటు ఉంటారని చెప్పారు. గత ఐదేళ్లు రాజధాని రైతులను అప్పటి ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందని, అందువల్ల రైతులను కూడా గౌరవించుకోవాలని నాదెండ్ల మనోహర్ అన్నారు. గత ప్రభుత్వం రాజకీయ కక్షతో పోలవరాన్ని, అమరావతిని నిలిపివేసిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పనులు పునఃప్రారంభమయ్యాయని, అమరావతి పనులను కూడా తిరిగి ప్రారంభించేందుకు ప్రధాని ఇక్కడికి వస్తున్నారని చెప్పారు. మే 2న రూ.లక్ష కోట్ల అభివృద్ధి పనులను మోదీ ప్రారంభిస్తారని అన్నారు.

## ఏపీ సిట్ అధికారుల అదుపులో రాజ్ కేసిరెడ్డి

**హైదరాబాద్ :** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రాజ్ కేసిరెడ్డిని ఏపీ సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం సిట్ విచారణకు హాజరయ్యేందుకు దుబాయ్ నుంచి హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు. ఈ క్రమంలో రాజ్ కేసిరెడ్డిని ఏపీ సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం, విజయవాడకు తరలిస్తున్నారు.

**అంతకుముందు రాజ్ కేసిరెడ్డి ఆడియో విడుదల**

మంగళవారం సిట్ విచారణకు హాజరవుతున్న నేపథ్యంలో రాజ్ కేసిరెడ్డి ఓ ఆడియోని విడుదల చేశారు. అందులో 'నేను రేపు(మంగళవారం) సిట్ విచారణకు హాజరవుతున్నాను. రేపు మధ్యాహ్నం 12:00 గంటలకు సిట్ ఆఫీసుకు వస్తానని సిట్ అధికారులకు సమాచారం ఇచ్చాను. నా ముందస్తు బెయిల్ అంశానికి సంబంధించి హైకోర్టులో వాదనలకు సమయం పట్టేలా ఉంది. కాబట్టి సిట్ విచారణకు హజరవుతున్నాను' అని పేర్కొన్నారు.

**రెండురోజుల క్రితం విజయసాయి రెడ్డిపై**

రెండురోజుల క్రితం విజయసాయి రెడ్డిపై రాజ్ కేసిరెడ్డి ధ్వజమెత్తారు. విజయసాయి చెప్పే మాటలు నమ్మొద్దంటూ మీడియాకు రాజ్ కేసిరెడ్డి ఆడియో విడుదల చేశారు. త్వరలోనే విజయసాయి బండారం బయటపెడతానన్నారు. పోలీసుల విచారణకు సహకరిస్తానని తెలిపారు. న్యాయపరమైన ప్రక్రియ పూర్తి అయిన తర్వాత పోలీసులకు సహకరిస్తానని పేర్కొన్నారు. కొద్దిరోజులుగా తనపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. "సిట్ నోటీసులపై హైకోర్టును ఆశ్రయించా. మార్చిలో సిట్ అధికారులు మా ఇంటికి వచ్చారు. నేను లేనప్పుడు మా అమ్మకు నోటీసులు ఇచ్చారు. సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశా' అని గత ఆడియోలో పేర్కొన్నారు రాజ్ కేసిరెడ్డి.

## శంకర్ విలాస్ ఆర్వోబీ ఎట్టిపరిస్థితుల్లోనూ ఆగదు

**గుంటూరు:** కేంద్రం మద్దతుతో నెలల వ్యవధిలోనే శంకర్ విలాస్ ఆర్వోబీ అనుమతులు తీసుకొచ్చామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులోని కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శంకర్ విలాస్ పైవంతెన కోసం భవనాలు, స్థలాలు కోల్పోతున్న వారికి పరిహారం పంపిణీ చేసి మాట్లాడారు. కొందరు కావాలని ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని పెమ్మసాని ఆరోపించారు. వంతెన నిర్మాణం ముందుకెళ్లకుండా చేయడమే కొందరి ఆలోచన అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఈ వంతెన ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని స్పష్టం చేశారు.

## 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి

-మొదటిపేజీ తరువాయి

సాగుతున్నాయన్నారు. కొత్తగా డయా ఫ్రమ్ వాల్ నిర్మాణ పనులను 990 కోట్లతో జనవరి 18న మొదలుపెట్టామని తెలిపారు. రెండు కట్టర్లు, రెండు గ్రాబర్లతో డయాఫ్రమ్ వాల్ పనులు శర వేగంగా జరుగుతున్నాయి అన్నారు. ఏప్రిల్ 30 కల్లా మూడవ కట్టర్ కూడా అందుబాటులోకి రానుందన్నారు. వర్షాకాలంలో సైతం పనులు జరిగేలా, ఎగువ కాపర్ డ్యామును, బలోపేతం చేయడానికి బట్రస్ డ్యాం, మే నెలకల్లా పూర్తి చేస్తామని చెప్పారు. చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా, ఈ ఏడాది డిసెంబర్ చివరినాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామన్నారు. డయాఫ్రం వాల్ పూర్తయ్యే వరకు వేచి చూడకుండా, సమాంతరంగా గ్యాప్%-%1 వద్ద, ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మాణాన్ని ఏప్రిల్ నెలలో మొదలుపెట్టామని మంత్రి తెలిపారు. గ్యాప్%-%2 వద్ద ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు ఈ ఏడాది నవంబర్%-%30 లోగా మొదలు పెట్టేలా, చంద్రబాబు ప్రణాళికలను అమలు చేస్తామని, వచ్చే 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేలా పనులు మరింత వేగవంతం చేస్తామన్నారు. చంద్రబాబు ఇటీవల జరిపిన రివ్యూలో 2027 లో గోదావరి పుష్కరాలు ఉన్నందున ఆ ఏడాది జూన్ కల్లా పూర్తయ్యేలా చూడాలని చెప్పారని, సాధ్యమైనంత వరకు అప్పట్లో గా పూర్తయ్యేందుకు పనులను వేగవంతం చేస్తామని లేనియెడల అనుకున్న లక్ష్యానికి కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. గత జగన్ ప్రభుత్వంలో లెఫ్ట్ కెనాల్ కు అర బస్తా సిమెంట్ గాని, రూపాయి పని నోచుకోలేదు అన్నారు. కుటమి ప్రభుత్వం 1200 కోట్లతో టెండర్లు పిలవడంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. గోదావరి వరద జలాలు లెఫ్ట్ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకు, తరలిస్తామని, తద్వారా ఉత్తరాంధ్రకు సాగు, తాగునీరు అందుతుందన్నారు. ఈ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు.

## ఏపీలో స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు



**విజయవాడ :** రోడ్డుపై నడిచి వెళ్తున్నప్పుడూ లేదా వాహనాల్లో వెళ్తున్నప్పుడు రోడ్డుపక్కన వీధి వ్యాపారులను మనం గమనిస్తూనే ఉంటాం. తినుబండారాల దగ్గర నుంచి వస్తువుల వరకూ విక్రయిస్తూ ఉంటారు. పొట్టకూటి కోసం రహదారుల పక్కన, తోపుడు బండ్ల మీద చిరువ్యాపారులు.. తమ వ్యాపారాన్ని కొనసాగిస్తూ ఉంటారు. కూటి కోసం కోటి కష్టాలు అన్నట్లుగా వారి ఇబ్బందులు వారివి. అయితే వీధి వ్యాపారుల కారణంగా అప్పడప్పుడూ రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతూ ఉంటుంది. ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుంటాయి. ఈ నేపథ్యంలో వారి జీవనోపాధి దెబ్బతీయకుండా.. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు అమలు చేస్తోంది.పట్టణాల్లో రద్దీ?ని నియంత్రించేందుకు, వీధి వ్యాపారులకు పరిశుభ్రమైన వ్యాపార పద్ధతులు అలవాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టును తీసుకువచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాలతోనే నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్ 2013లో ఈ స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టును ప్రారంభించింది. స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు కింద వీధి వ్యాపారులకు కంటైనర్ షాపులు నిర్మించి ఇవ్వనున్నారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 200 కంటైనర్ షాపులు నిర్మించి వీధి వ్యాపారులకు అందించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే నెల్లూరు మైపాడు రోడ్డులో పైలట్ ప్రాజెక్టుగా స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఇప్పుడు శ్రీకాకుళంలోని కొత్తవంతెన రహదారిలోవీధి వ్యాపారులకు కంటైనర్లు నిర్మించి ఇవ్వనున్నారు.పట్టణాలు, నగరాల్లో రోడ్ల పక్కన ఆహార పదార్థాలు, వ్యాపారాలు చేసేవారికి స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు కింద కంటైనర్లు కేటాయిస్తారు. 18 ఏళ్లు పైబడి ఉండాలి. అలాగే స్థానిక సంస్థలో వివరాలు నమోదు చేసుకుని ఉండాలి. అర్హులకు స్ట్రీట్ వెండర్స్ కమిటీ ద్వారా అందరి సమక్షంలోనే ఈ కంటైనర్ దుకాణాలు కేటాయిస్తారు. ఒకే రకమైన ఆహార పదార్థాలు, ఉత్పతులు విక్రయించేవారికి వీటిని కేటాయిస్తారు. ఈ కంటైనర్ దుకాణాలలో అవసరమైన అన్నిరకాల మౌలిక సదుపాయాలు, రూఫ్ టాప్ సీలింగ్, సోలార్ విద్యుత్తు, ఉచిత వైఫై, అధునాతన ఫర్నిచర్ ఉంటాయి. అలాగే ఆహార పదార్థాల తయారీ, మార్కెటింగ్‌పైనా ప్రత్యేక శిక్షణ అందిస్తారు.

# జర్నలిస్ట్ వెంపటి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన షేక్ సైదా





టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 21

2021 ఏప్రిల్ 21న కరోనా మహమ్మారి కాటుకు మరణించిన హుజూర్ నగర్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మిత్రుడు వెంపటి శ్రీనివాస్ 4వ వర్ధంతి సందర్భంగా సోమవారం టీజేఏ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ నందు అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో కీ.శే. వెంపటి శ్రీనివాసును స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు షేక్ నవాబ్ జాని,బయ్యారపు రవీంద్ర, నందిగామ నాగేంద్ర కుమార్, కొత్తపల్లి మధు సూదన్, కొల్లోజు నాగేంద్రా చారి తదితరులు పాల్గొన్నారు


## గార్లపేట రోడ్డులో మద్యం షాపు వద్దంటూ ఐద్వా ఆధ్వర్యంలో నిరసన



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 21

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని గార్లపేట రోడ్డులో మద్యం షాపు ఏర్పాటు చేయడానికి వీలు లేదంటూ సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వా జిల్లా కార్యదర్శి కె రమాదేవి మాట్లాడుతూ పేదలు నివసించే మరియు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలు ఉండే చోట మద్యం షాపు ఏర్పాటు చేయడం దారుణం అన్నారు. ఈ ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేయడం వల్ల పేద ప్రజల జీవనం దెబ్బతింటుందని, మహిళలపై దాడులు హింసలు పెరుగుతాయని అన్నారు. విద్యార్థులు, ఉద్యోగులుకు, మహిళలకు ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. మద్యపానం నిషేధం చేయాల్సిన ప్రభుత్వం మద్యం షాపులను ఇస్తారేతిగా పెట్టడం దారుణం అన్నారు. మద్యం షాపు ఏర్పాటును ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే బషీర, ప్రసన్న, సిఐటియు నాయకులు నరేంద్ర, స్థానికులు శ్రీనివాసులు, మల్లయ్య, గంగులు, కిషోర్, బాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగ పరుచుకోండి:




సర్పంచ్ మోహనప్రియ

ఏర్పేడు స్వర్ణ సాగరం

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం యం డి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం వెన్నెలకంటి వైద్యశాల వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించబడునని ఈ వైద్య శిబిరం నందు ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహించుబడును. కావున యం డి పుత్తూరు గ్రామస్తులు మరియు చుట్టుపక్కల గ్రామస్తులు ఈ సదావకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలియచేసారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,



టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 21

మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా 9 మంది లబ్ధిదారులకు నాలుగు లక్షల 5వేల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులు మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితులు బాగా లేక ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న బిల్లులను ముఖ్యమంత్రికి అర్జీలు పెట్టుకోవడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెక్కులను మంజూరు చేయడంతో ముఖ్యమంత్రికి మరియు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, కౌన్సిలర్లు అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్త వీరాపురంలో పోషణ పక్వాడ కార్యక్రమం

పౌష్టికాహారం తోనే రక్తహీనత నివారణ సిడిపిఓ కృష్ణ మంజరి




ఏర్పేడు స్వర్ణ సాగరం:-

ఏర్పేడు మండలం కొత్త వీరాపురం సచివాలయం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రేణిగుంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ మంజరి మాట్లాడుతూ అంగన్వాడీల్లో గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగనవాడి అంగనవాడికి వచ్చే పిల్లలు క్రమం తప్పకుండా ప్రభుత్వం అందించే పోషకాహారం పాలు గుడ్లు తీసుకోవాలని రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఇంటివద్ద పెరటి తోటల్లో చౌకగా లభించే ఆకుకూరలు కాయగూరలు పండ్లు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మోదుగులపాలెం కోపాక కొత్త వీరాపురం అంగన్వాడీ కార్యకర్తలు నాగభూషణ అమ్మ శారద వైష్ణవి సహాయకులు శాంతి గౌరీ అంగన్వాడి సూపర్వైజర్ భారతి ప్రగతి స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ శిరీష సహాయకులు మురగయ్య గర్భిణీ స్త్రీలు బాలింతలు తల్లులు కిషోర్ బాలికలు పాల్గొన్నారు

## వక్ఫ్ బిల్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి.




కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 21

వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంటులో ఆమోదించడాన్ని నిరసిస్తూ కనిగిరి జమియత్ ఉలమా % అంజుమన్ ఏ కమిటీ ఇస్లామియా కమిటీ నాయకుల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కనిగిరి ఒంగోలు బస్టాండ్ షాది ఖానా నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కనిగిరి జమియత్ ఉలమా % అంజుమన్ ఏ ఇస్లామియా కమిటీ ప్రతినిధులు సయ్యద్ యాసీన్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందన్నారు. అందులో భాగంగానే ఈ బిల్లును తీసుకొచ్చారన్నారు. ఈ బిల్లును భారతదేశంలోని ప్రతి ముస్లిం వ్యతిరేకిస్తున్నారని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు పై పునరాలోచించి తక్షణమే బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో దేశవ్యాప్తంగా తమ నిరసన కార్యక్రమాలను ఉధృతంగా చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పామూరు బస్టాండు నందు మానవహారం ఏర్పాటుచేసి ఆర్డీవోకి వినతి పత్రం అందజేశారు.ఈ కనిగిరి జమియత్ ఉలమా,అంజుమన్ ఏ కమిటీ ఇ స్లామియా కమిటీ అధ్యక్షుడు షేక్ అహమ్మద్,మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, రోషన్ సందని, గుడిపాటి ఖాదర్, ఫిరోజ్, ముస్లిం సోదరులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాట జూదం నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తుల అరెస్టు:



మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 21

సత్య సాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మరియు పెనుకొండ ఎస్ డి పి ఓ పర్యవేక్షణలో, పేకాట ఆడుతున్నట్లు రాబడిన సమాచారం మేరకు ఈ దినం అనగా 21.04.2025 న సోమవారం మద్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో మడకశిర మండలం, భీమరాయనపల్లి గ్రామం బయట నరసింహారెడ్డి కానుగ చెట్టు సమీపంలో గల కంప చెట్లల్లో సుమారు 20 మంది వ్యక్తులు పేకాట ఆడుతుండగా, మడకశిర పోలీస్ యూ /జి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ , వారి సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న వ్యక్తులను చుట్టుముట్టగా, అందులో కొంత మంది వ్యక్తులు అక్కడి నుండి తప్పించుకుని పారిపోగా, అందులో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి నుండి మొత్తం 90,070/- (తొంభై వేలా డెబ్బై రూపాయలు) 4 మోటార్ సైకిళ్ళను, 4 మొబైల్ ఫోన్లు మరియు 52 పేకట ముక్కలను స్వాధీనంలోకి తీసుకోవడం అయినది. దాని మేరకు దొరికిన నలుగురు వ్యక్తులు మరియు పారిపోయిన వ్యక్తులపై మడకశిర పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం అయినది.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## కాణిపాకం స్వామి వారి హుండీ లెక్కింపు



హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో పెంచల కిషోర్

కాణిపాకం ,ఏప్రిల్ 21 స్వర్ణ సాగరం

కాణిపాకం వారి హుండీ లెక్కింపు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి హుండీ లెక్కింపు ద్వారా 24 రోజులకు రాబడిన ఆదాయం 1,71,77,943 రూపా యలు,బంగారం 165.గ్రాములు,వెండి 1, కిలోల 350 గ్రాములు,గో సంరక్షణ హుండీ ద్వారా 13,814 రూపాయలు.నిత్య అన్నదానం హుండీ ద్వారా 42,436 రూపాయలు.ఫారిన్ కరెన్సీ యూఎస్ఏ 309. డాలర్స్. ఆస్ట్రేలియా- 5. డాలర్స్ . కెనడా - 50 డాలర్స్. మలేషియా- 4. రింగ్గిట్స్ . యూరో 10. యు ఏ ఈ 135. ధీరమ్స్.ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ తెలిపారు, ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు, ఏఈఓలు రవీంద్రబాబు,హరిమాధవరెడ్డి, ధనంజయ, ప్రసాద్, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు - కోదండపాణి, శ్రీధర్ బాబు, హుండీ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం నాయుడు, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎలక్షన్ నామినేషన్ పక్రియ ప్రారంభించిన ఎలక్షన్ అధికారులు



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 21

హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైనది సోమవారం ఎన్నికల అధికారులు ఎమ్మెస్ రాఘవరావు,వట్టికూటి అంజయ్య లకు హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి జక్కుల వీరయ్య,ఉపాధ్యక్ష పదవికి కుక్కడపు సైదులు,ప్రధాన కార్యదర్శి పదవికి బి.నాగేశ్వరరావు(నగేష్ రాథోడ్) జాయింట్ సెక్రెటరీ పదవికి మద్దుల నాగేశ్వరరావు,లైబ్రరీ సెక్రటరీ పదవికి కొణతం శ్రీనివాసరెడ్డి,కార్యవర్గ సభ్యురాలుగా షేక్ మౌలాబీల నామినేషన్ దాఖలు చేయగానామినేషన్ పత్రాలను స్వీకరించినారు ప్రక్రియ మంగళవారం వరకు జరుగుతుండడంతో మిగతా పోస్టులకు కూడా భారీ ఎత్తున నామినేషన్లు దాఖలయ్యే అవకాశాలున్నాయి.ఎట్టకేలకు హుజూర్ నగర్ న్యాయవాదులు హైకోర్టు ను ఆశ్రయించడంతో ఎలక్షన్ జరగడం సంతోషంగా ఉందని న్యాయవాదులు చర్చించుకుంటున్నారు.

## మోడల్ స్కూల్ వద్ద నిర్మించిన జగనన్న కాలనీ లేఔట్ లో మౌలిక వసతులు కల్పించాలి.



హౌసింగ్ డిఈ కోటిరెడ్డిని కోరిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్21

కనిగిరి పట్టణంలోని మోడల్ స్కూల్ వద్ద జగనన్న కాలనీ లేఔట్ లో మౌలిక వసతులు కల్పించాలని హౌసింగ్ డిఈ ని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ సోమవారం కోరారు. ఈ మేరకు డిఈ కోటిరెడ్డికి ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ హౌసింగ్ కాలనీలో 1300 మందికి గతంలో ఇళ్ల స్థలాలను కేటాయించారని, అందులో 300 మంది ఇప్పటికే గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోగా, మరో 300 గృహాలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. మోడల్ స్కూల్ వద్ద నుండి కాలనీ లేఅవుట్ వరకు రోడ్డు మరమ్మతు పనులు చేయించి, వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ లేఅవుట్ కాలనీలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, సమస్యను పరిష్కరించడంతోపాటు, విపరీతంగా పెరిగిపోయిన పిచ్చి మొక్కలు, చిల్ల చెట్లను తొలగించేందుకు జంగిల్ క్లియరెన్స్ చేయించే విధంగా ప్రతిపాదనలు పంపి, అనుమతులు రాగానే జగనన్న కాలనీని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సానుకూలంగా స్పందించిన డిఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# మాదకద్రవ్యాల నియంత్రణపై ఉక్కు పాదం మోపాలి



## పోలీసుల దృష్టికి జనసేన నేత సురేష్ నాయుడు

**ముత్తుకూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 21**

మాదకద్రవ్యాల నియంత్రణపై ఉక్కు పాదం మోపాలని సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బే పల్లి సురేష్ నాయుడు సోమవారం పోలీసులకు విజ్ఞప్తి చేశారు. యువత చెడు మార్గంలో పయనిస్తూ వ్యసనాలకు బానిసలుగా మారి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. కొందరు స్వార్ధపరులు వీరిని ప్రోత్సహిస్తూ లాభపడుతున్నారని తెలిపారు. వీరిపై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కూటమి పాలకులు ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వివరించారుసమాజంలో ఇటువంటి సంఘటనలు ప్రమాదకరమన్నారు. పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన వారిలో వెంకటాచలం ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు సీనియర్ నాయకులు రహీం మండల అధ్యక్షులు గణపతి బోల అశోక్ శీను కిషోర్ ఎస్ శ్రీహరి రెహమాన్ చిన్న తదితరులు పాల్గొన్నారు

# ఉర్దూ స్కూల్ పరిరక్షణకై ఎంపీడీఓ ని కలిసిన ముస్లిం సోదరులు

## ఉర్దూ స్కూల్ విద్యార్థులను పట్టణ మోడల్ మరియు తెలుగు స్కూల్ కి బదిలీ ఆపు విన్నపము



**రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 21**

పట్టణ ఉర్దూ స్కూల్ విద్యార్థులను పట్టణ మోడల్ మరియు తెలుగు స్కూల్ కి బదిలీను నిలువరించి ఉర్దూ స్కూల్ విద్యార్థుల భవిష్యత్ కోసం పట్టణ ముస్లిం సోదరులు రేణిగుంట మండల ఎంపీడీఓ ని కలిసి అర్జీ సమర్పించారు. ముస్లిం సోదరుల అధ్యక్షులు మాజీ ఉప సర్పంచ్ జీ కే మునీర్ మాట్లాడుతూ పట్టణ జనాభాలో ముస్లిం 35% ఉండారని, ఆంధ్ర రాష్ట్ర ముస్లిం సోదరులకు మాతృ భాష అయిన ఉర్దూ మీడియంలో విద్య అభ్యసించుటకు అప్పటి ప్రభుత్వాలతో పోరాడి రేణిగుంట మండలానికి సంబంధించి పట్టణం లో ఉర్దూ స్కూల్ ని తాత్కాలిక భవనాలలో నిర్వహణ సాధించుకున్నట్టు, తదుపరి వచ్చిన ప్రభుత్వాలలోని అటవీ శాఖ మంత్రి బొజ్జల గోపాల కృష్ణ రెడ్డి మంజూరు చేసిన ఇరవై ఆరు లక్షల రూపాయిల ఖర్చుతో శాశ్వత ఉర్దూ స్కూల్ భవనాన్ని నిర్మించుకొని విద్యాభ్యాసంలో మండలానికి ఉర్దూ స్కూల్ చిహ్నంగా నిలిచిందని, అంతటి చరిత్ర కలిగిన ఉర్దూ స్కూల్ లో ప్రస్తుతం 70 మంది విద్యార్థులు విద్యను ఉర్దూ మీడియంలో అభ్యసిస్తున్నట్టు తెలిపారు. ఈ మధ్యకాలంలో విద్యార్థుల సంఖ్య తగ్గిందని ఈ విద్యా సంవత్సరం విద్యార్థులను వేరే స్కూల్ లకు బదిలీ చేయటం భావ్యం కాదని ఇందుకు విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నట్టు అర్జీలో విన్నవించినట్టు తెలిపారు. దీనితోపాటు విద్యార్థుల సంఖ్య పెరిగే దిశగా పట్టణ ముస్లిం సోదరులు నడుము బిగించినట్టు తెలిపారు, అర్జీని అందుకున్న ఎంపీడీఓ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో మజీద్ ఏ ఆజం సిబ్బంది, మజీద్ ఏ ఆజాం మాజీ మెంబర్లు, అడ్వకేట్ జాకీర్ హుస్సేన్, ఎస్ మహబూబ్ బాషా(రైటర్ భాష), ముబారక్ మహబూబ్ బాషా, రహమతుల్లా, కాసిం పీరా, జీలాని బాషా పాల్గొన్నారు.

# మల్లం గ్రామ దళితుల బహిష్కరణ చేసిన వారి వెంటనే అరెస్టు చేయాలి.

## దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్.



**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 21**

పిఠాపురం జిల్లా మల్లం గ్రామానికి చెందిన దళిత కుటుంబం సాంఘిక బహిష్కరణ చేయటము ఏమిటని ప్రజాస్వామ్య దేశమంటూనే కూటమి ప్రభుత్వం,పవన్ కళ్యాణ్ స్పందించాలని ప్రకాశం జిల్లా దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు పూర్ణకంఠ తిరుమలయ్య, పందిటి మోహన్ అన్నారు. ఆ గ్రామంలో రెండు రోజులు పాటు జరుగుతున్న మల్లం గ్రామానికి చెందిన ఒక అగ్రకులం వారి ఇంట్లో పల్లపు సురేష్ బాబు విద్యుత్ పనులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగింది.దానిపై ఇరు వర్గాల పెద్దలు కూర్చుని కుటుంబానికి 2లక్షల 75000 సహాయం చేయాలని నిర్ణయించడం జరిగింది. మమ్మలనే నష్టపరిహారం అడిగారనే ధోరణిలో అగ్రకులాల పెద్దలందరూ దళిత కుటుంబాలందరినీ సాంఘిక బహిష్కరించాలనేది నిర్ణయించుకుని గ్రామంలో ఉన్న దళితులకు పాలు తాగే చంటి పిల్లల సైతం పాలు ఇవ్వద్దని, టిఫిన్ సెంటర్ టిఫిన్లు వారికి అమ్మకూడదని, కిరణా వ్యాపారుల కిరాణా ఇవ్వకూడదని, చివరకు బయట నుండి వచ్చే చేపల గంపల్ని కూడా వెనక పంపడం జరిగిందని ఇది అవమానియా ఘటననివారు అన్నారు.దీనిపై నియోజకవర్గ ఎమ్మెల్యే,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి కుటుంబానికి న్యాయం చేయాలని,అంతేకాకుండా భవిష్యత్తులో ఇలాంటి సాంఘిక బహిష్కరణ ఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత ఆయనకే ఉందని అన్నారు. ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులపై చర్యలు తీసుకోవాలని జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సును అమలు చేయాలని వారు కోరారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘాలుగా ఎన్నో ఆందోళన చేస్తున్న ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పథకాల అమలు జరిగి ఉండుంటే ఈరోజు పల్లపు సురేష్ భవన నిర్మాణ కార్మికుడు ఎలక్ట్రిషన్కు 5 లక్షల ఆర్థిక సహాయం అందేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చంద్రన్న బీమా పథకం ద్వారా సురేష్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

# ఏ పీ ఎం ఎఫ్ రేణిగుంట సభ విజయవంతం



**రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 21**

ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఫౌండర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిల్లీ బాబు రెడ్డి, మాజీ జాప్ రాష్ట్ర కార్యదర్శి తిరుపతి సీనియర్ జర్నలిస్ట్ కల్లుపల్లి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల ఏవియేషన్ కార్యాలయం నందు సమావేశం జరిగింది. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని వచ్చే నెల తిరుపతిలో జరుగు ఏ పీఎం ఎఫ్(ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్) సభ రేణిగుంట జర్నలిస్టులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు వరప్రసాద్, మణి, రమేష్, భాగ్యరాజ్, మోహన్ నాయుడు, శివమూర్తి, వినోద్, శివ, రాజశేఖర్, హరీష్, మధు, కృష్ణంరాజు, నాగూర్, అప్సర్, బాలు, శంకేష్ యాదవ్, ధనుష్ నాయుడు పాల్గొన్నారు.

# రొయ్యల పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

## సిఐటియు డిమాండ్

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 21**

రొయ్యల పరిశ్రమలలో ప్రమాదాలు నిత్య కృత్యంగా మారాయి తోటపల్లి గూడూరు మండలం అనంతవరం గ్రామంలోని వాటర్ బేస్ రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ లో అమ్మోనియం గ్యాస్ లీకైన ఘటన ప్రత్యక్ష ఉదాహరణ. గతంలో కూడా జిల్లాలోని పలు రొయ్యల పరిశ్రమలలో ప్రమాదాలు జరిగిన పరిస్థితి, కార్మికుల ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు జరిగాయని సిఐటియు మండల కార్యదర్శి మారు బోయిన రాజా పేర్కొన్నారు. వాటర్ బేస్ మరియు మహాలక్షిపురం శరత్ రొయ్యల ఫ్యాక్టరీ వద్ద కరపత్రాలు పంపిణీ చేసి కార్మికులతో మాట్లాడటం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాజమాన్యాలు ప్రమాదాల నివారణ కన్నా ప్రమాద కారణాలు బయటకు తెలియజేయకూడదన్న దాపరికం పైనే ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తున్నారని, పరిశ్రమలను తనిఖీ చేసి పర్యవేక్షించవలసిన కార్మిక శాఖ అధికారులు మొద్దు



నిద్రపోతున్నారని ప్రమాదాలు జరిగిన తర్వాత హడావిడి చేయడమే తప్ప ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టడం లేదని, తనిఖీలు లేవు పరిశ్రమల యాజమాన్యాలు తగిన భద్రతా చర్యలు తీసుకోవట్లేదు, ఉద్యోగులు కార్మికుల పట్ల ఎలా వ్యవహరిస్తున్నారంటే సామర్థ్యానికి అనుగుణంగా ఉత్పత్తి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారా లేదు అనిచెప్పాలి భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదు అనే విషయాలను కార్మిక శాఖ అధికారులు ప్రభుత్వం పరిశీలించవలసి ఉన్నా అది జరగడం లేదు సేఫ్టీ ఆడిటింగ్ నిక్కచ్చిగా జరిపి ఆ నివేదికలను ఉద్యోగులకు కార్మికులకు బహిరంగంగా ప్రదర్శించాలని పరిశ్రమలలో ప్రమాదాలు నివారించి కార్మికులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలతో పాటు కార్మిక శాఖ అధికారులకు ఉన్నదని జిల్లాలోని అన్ని రొయ్యల పరిశ్రమంలో భద్రతా ప్రమాణాలపై సేఫ్టీ % ఆడిటింగ్ నిర్వహించి కార్మిక చట్టాలు అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్యదర్శి ఆరణి గోపి ట్రెజరర్ ఎన్ శివ,శీను,సుబ్బయ్య అన్నం వెంకటయ్య ఎన్ శీను, రమేష్, సారధి,లక్ష్మయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువత జీవితాల్లో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం..

## మెగా డిఎస్సి నోటిఫికేషన్ విడుదలే దీనికి నిదర్శనం..

## మాట నిలబెట్టుకున్న ఏపి.సియం చంద్రబాబు

## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**శ్రీరంగరాజపురం :స్వర్ణసాగరం: ఏప్రిల్ (21)**

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడిన కూటమి ప్రభుత్వం.., మెగా డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి.., నిరుద్యోగ యువత జీవితాల్లో వెలుగులు నింపేందుకు సిద్ధమైందనీ..ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనకు నిదర్శనమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో కొనియాడారు.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా.. కూటమి ప్రభుత్వం మెగా డిఎస్సి



నోటిఫికేషన్ను విడుదల చేసింది..ఈ నేపథ్యంలో ఇచ్చిన హామీను నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధిని సోమవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సోమవారం ఓ ప్రకటనలో అభినందనలు తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రకాల అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. మరీ ముఖ్యంగా నిరుపేదలు లేని సమాజ స్థాపనే ఆయన లక్ష్యమని చెప్పారు. అదేసమయంలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టి.., తాజాగా మెగా డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి..,16347 ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి కంకణం కట్టుకోవడం ఏపీ సీఎం చంద్రబాబు నా యుడు పరిపాలనా దక్ష తకు నిలువెత్తు నిదర్శనం అని చిత్తూరు పార్లమెం టు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రశంసిం చారు. ఇకపోతే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.., విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు.. ఇందులో కీలక పాత్ర పోషించి.., రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేయడం శుభపరిణామమ న్నారాయన.2047 విజన్ తో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజా దీవెనలు మెండుగా ఉన్నాయన్నారు.

# వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న మడకశిర నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప

**మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 21**

వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప అలాగే శ్రీ సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనపల్లి నరసింహమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ ప్రతి గడపకూ వెళ్ళి సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అన్ని వర్గాలను ముందుకు నడిపించింది వైయస్ జగన్ ప్రభుత్వం. సమాజం అంటే అందరికీ సమాన అవకాశాలు కల్పించాలి అనే విధంగా వైయస్ జగన్ పాలన కొనసాగించారు. కలలు కనడం కాదు దానిని ఆచరణలోకి తీసుకురావాలని ఒక్క జగన్ మాత్రమే అసమానతలు ఉన్న సమాజాన్ని ఐదేళ్ళలో దానిని సమాన స్థాయికి తీసుకొచ్చారు. పేదలు, ఎస్సీలు, మైనార్టీలు వీరిని ఎలా పేదరికం నుంచి బయటికి తీసుకురావాలని ఆలోచించి అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని అమలుచేసి నిరూపించిన ఘనత జగన్‌ది. ఒక సంస్కర్తలా అణగారిని వర్గాలను చేయి అందించి పైకి తీసుకొచ్చారు. మొక్కవోని దీక్ష, నిబద్ధత వల్లే ఇది సాధ్యమవుతుంది. అవన్నీ జగన్‌గారి లో మనం చూశాం. మన పార్టీ పేదల పక్షం అని గుండెమీద చెయి వేసుకుని చెప్పగలిగిన ధైర్యాన్నిచ్చారు. అదే కూటమి నాయకులు ఏడాది తిరగక ముందే బయటికి రాలేని పరిస్థితుల్లో ఉన్నారు. రెడ్ బుక్ పేరుతో అక్రమ కేసులు, వేధింపులకు గురిచేస్తూ పాలన సాగిస్తున్నారు. బరితెగింపు పాలన స్పష్టంగా కనిపిస్తుంది.



ఏది ఏమైనా వైఎస్సార్సీపీ నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉంది. వైఎస్సార్సీపీ డీఎన్ఏ పేదల పక్షపాతిగా ఇలాగే ఉంటుంది. జగన్ అన్నట్లు నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ, నా బడుగు బలహీన వర్గాలనేది ఈ పార్టీలో ఎప్పటికీ అదే ఉంది దేశం గర్వించే రీతిలో విజయవాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది జగన్ ప్రభుత్వం. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుపై నిబద్ధతతో ఆలోచించి ఏర్పాటు చేస్తే చంద్రబాబు సీఎం కాగానే దానిని గాలికొదిలేశారు. కచ్చితంగా దానిని మనం ఎదుర్కుందాం, జాతి సంపద అంబేద్కర్ విగ్రహం, దానికి ఎవరు ఎలాంటి నష్టం తెచ్చే ప్రయత్నం చేసినా నిలువరించి మనం అధికారంలోకి రాగానే పూర్వ వైభవం తీసుకొద్దాం. అంబేద్కర్ విగ్రహం కొందరికి కంటగింపుగా మారింది. స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ ను రక్షించుకుందాం.అని ఈ సందర్భంగా తెలియజేసారు.

# మెగా డీఎస్సీ విడుదలతో నిరుద్యోగులకి పండగ వాతావరణం కనిపిస్తుంది.

## ఎన్నికల హామీలు చెప్పినట్లు మెగా డీఎస్సీ విడుదల చేయటంతో నిరుద్యోగులు కళ్ళల్లో ఆనందం కనిపిస్తుంది

**స్వర్ణసాగరం చిత్తూరు ఏప్రిల్-21**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడంతో నిరుద్యోగులలో ఒక పండగ వాతావరణం కల్పిస్తుంది. గతంలో ఎప్పుడు లేని విధంగా 16347 టీచర్ ఉద్యోగాలకు రాష్ట్ర ప్రభుత్వం జీవోలు నెంబర్ 15 మరియు 16 విడుదల చేయడంతో నిరుద్యోగుల్లో ఆనందం కనిపిస్తుంది. గత ఐదేళ్ల పాఠశాలలు వేలవెలబోతున్నది... ఇప్పుడు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయడానికి షెడ్యూల్ విడుదల చేయడంతో ఎక్కడ చూసిన పండగ వాతావరణం నెలకొనడంతో పాటు, పాఠశాలలన్నీ కూడా కళకళలాడబోతున్నాయి. ఎప్పుడూ లేనివిధంగా జూన్ 6వ తేదీ నుండి జూలై 6 తేదీ వరకు కంప్యూటర్ బేస్ టెస్ట్ విధానంతో పారదర్శకంగా పరీక్ష నిర్వహించి నిరుద్యోగులకు మేలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడం చాలా సంతోషంగా ఉంది. అదేవిధంగా నిరుద్యోగులకు వయోపరిమితిని కూడా ఓసి బీసీల కు 44 సంవత్సరాలు మరియు ఎస్సీ ఎస్టీలకు 49 సంవత్సరాలు వికలాంగులకు 54 సంవత్సరాలు పెంచడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోతుంది. గత జగన్మోహన్ రెడ్డి హయాంలో



ఉపాధ్యాయుల చేత బాత్రూములు ఫోటో తీయించుటము, వంటగదులు ఫోటో తీయించడంతోపాటు, వైన్ షాపులు కాడ వారికి డ్యూటీ వేసి ఉపాధ్యాయుల యొక్క ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయటంతో వాళ్లని మానసికంగా ఆందోళనకు గురి చేసింది. ఉపాధ్యాయుల యొక్క విలువ తెలిసిన చంద్రబాబు నాయుడు ఈరోజు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడానికి, పేదవారి పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకున్నారు. ఎప్పుడు లేని విధంగా కీ విడుదల చేయటం, అభ్యంతరాలు స్వీకరించడం తూది కీ విడుదల చేయటం మరియు మెరిట్ జాబితాను విడుదల చేయడానికి 7 రోజులు సమయం కేటాయించడంతో ఈ యొక్క డీఎస్సీ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నారు అని విద్యార్థులు నిరుద్యోగులు సంబరపడుతున్నారు. గత వైసిపి హయాంలో అప్పటి విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఉపాధ్యాయుల బదిలీల కోసం 50 కోట్ల రూపాయలు లంచాల రూపంలో మెక్కి న విషయాన్ని నిరుద్యోగులు చర్చించుకుంటున్నారు.... ఈ ప్రెస్ మీట్ లో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్ ,పూతలపట్టు నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, చిత్తూరు నియోజకవర్గ తెలుగు యువత కార్యనిర్వాహ కార్యదర్శి యువరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



**సత్యవేడు స్వర్ణసాగరం ఏప్రిల్ 21**

సత్యవేడు ఆర్టీసీ డిపోకు సంబంధించి కొత్త ఆర్టీసీ బస్సుకు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభోత్సవం చేశారు.సోమవారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటరమణ ఆధ్వర్యంలో సత్యవేడు టు తిరుమల సర్వీసుకు సంబంధించి కొత్త ఆర్టీసీ బస్సుకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అంతకుమునుపు కొత్త బస్సుకు ఎమ్మెల్యే ఆదిమూలం పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టారు.అనంతరం గుమ్మడికాయతో దిష్టి తీయించిన తర్వాత ఎమ్మెల్యే ఆదిమూలం పలువురు టిడిపి నేతలు, అధికారులతో కలిసి ఆర్టీసీ బస్సు ఎక్కి టికెట్ తీసుకొని కొంత దూరం ప్రయాణించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత ఆర్టీసీపై ఉందన్నారు. ప్రతిరూ ట్లో నిర్దేశించిన సమయానికి బస్సులను నడపడానికి ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు.డ్రైవర్ లేదని,కండక్టర్ లేదని బస్సులను అర్ధాంతరంగా ఆపే సంస్కృతికి స్వస్తి పలకాలని ఆయన ఆర్టీసీ అధికారులను కోరారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆర్టీసీ బస్సులను నడిపి ప్రయాణికుల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మురళి, ఎస్సై రామస్వామి, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ రవి, టిడిపి మాజీ మండలా ధ్యక్షుడు పరమశివం, మురళి( చికెన్చిన్న), పిఎస్ఆర్, సుబ్రమణ్యం, శశిమోహన్నాయుడు, ప్రభాకర్ రెడ్డి, జక్కల శివానందం, గణేష్, రాధాకృష్ణ, జనసేన మండలాధ్యక్షుడు రూపేష్ కుమార్, ఆర్టీసీ యూనియన్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై అవగాహన

**స్వర్ణసాగరం తవణంపల్లి ఏప్రిల్ 21**



తవణంపల్లి మండలంలోని అంగన్‌వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం పక్షోత్సవాల్లో భాగంగా గర్భిణీలు, చిన్నారులు తీసుకొననే ఆహారంలో పౌష్టికాహార ప్రాధాన్యతను గుర్తించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండలంలో పక్షోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 2 నుండి 22 వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. దిగువ తడకర అంగన్ వాడి కేంద్రంలో నిర్వహించిన పక్షోత్సవాలకు ముఖ్య అతిథిగా తవణంపల్లి జడ్పిటిసి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైర్మన్ భారతి మదుకుమార్ పాల్గొని గర్భిణీలకు పసుపు, కుంకుమ, స్వీట్లు, పండ్లు, పూలు, గాజులతో సాంప్రదాయబద్ధంగా సీమంతం చేశారు. అనంతరం సోమవారం మత్యం, దిగుతడకర, అంగన్ వాడి కేంద్రాల్లో ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల, సూపర్వైజర్ లావణ్య పర్యవేక్షణలో పక్షోత్సవ వారోత్సవాలను నిర్వహించి పోషణ్ పక్వాడ్ ప్రజల్లో చైతన్యం తీసుకు రావడానికి కృషి చేస్తుందని గర్భిణీలు చిన్నారులు తీసుకునే ఆహారంలో పౌష్టికాహార ప్రాధాన్యతను గుర్తించి అంగన్‌వాడి కార్యకర్తలు వైద్య ఆరోగ్యశాఖతో పాటు గ్రామంలో వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యం చేస్తూ స్థానికంగా లభించే ఆహారంలో ఎలాంటి పోషక విలువలు ఉన్నాయో తెలియజే యడం జరుగుతుందని, ఆరోగ్యవంతమైన సమాజ కోసం ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి వర్కర్లు గర్భిణీ స్త్రీలు తల్లులు పాల్గొన్నారు.

# వ్యాపార విస్తరణే లక్ష్యం

## దేశీయ మార్కెట్‌లో ప్రవేశించనున్న టెస్లా కార్లు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సన్నిహితుడు, ప్రభుత్వ సామర్థ్య విభాగం (డోగ్) అధిపతి ఎలన్ మస్క్ ఈ ఏడాదిలో మన దేశంలో పర్యటించబోతు న్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు. టెస్లా, స్టార్‌లింక్, స్పేస్ఎక్స్, సామాజిక మాధ్యమం ఎక్స్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలకు ఆయన అధిపతి అన్న విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోడీతో ఫోన్‌లో సంభాషించిన అనంతరం మస్క్ తన భారత పర్యటనపై ప్రకటన చేశారు. సాంకేతిక పరిజ్ఞానంలో, ఆవిష్కరణలలో సహకారాన్ని, భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసికెళ్లాలని తాము కోరుకుంటున్నామని మోడీ తెలుపగా దానిపై మస్క్ స్పందిస్తూ 'ఈ సంవత్సరం చివరలో భారత్‌లో పర్యటించాలని భావిస్తున్నాను' అని చెప్పారు. మస్క్ భారత పర్యటనను కేవలం ఓ అత్యున్నత స్థాయి నాయకుడి రాకగానే చూడకూడదు. మస్క్ నేతృత్వంలోని టెస్లా సంస్థ విద్యుత్ రంగంపై ఆశలు పెట్టుకుంది. అలాగే స్టార్‌లింక్‌కు ఉపగ్రహ ఆకాంక్షలు ఉన్నాయి. కాబట్టి మస్క్ కేవలం ఓ స్నేహపూర్వక పర్యటన కోసమో లేదా అవకాశాలను అన్వేషించడం కోసమే భారత్



రావడం లేదు. ప్రపంచ సాంకేతికత, ఆవిష్కరణల వ్యవస్థలో భారత్ తన స్థానానికి మెరుగులు దిద్దుకుంటున్న సమయంలో ఆయన మన దేశానికి వస్తున్నారు. ట్రంప్ విధించిన సుంకాల భారాన్ని తగ్గించుకునేందుకు అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని భారత్ కోరుకుంటోంది. అదే సమయంలో మోడీ-మస్క్ మధ్య టెలిఫోన్ సంభాషణ జరిగింది. ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించినప్పుడు మస్క్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కలిశారు. అంతరిక్షం, సాంకేతికత, ఆవిష్కరణలు వంటి అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్నారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఆయన తన కుటుంబ సభ్యులతో సహా సోమవారం ప్రధానిని కలుస్తారు. రాబోయే కొద్ది నెలల్లో ముంబయి సమీపంలోని ఓడరేవుకు టెస్లా వేలాది కార్లను రవాణా చేయబోతోంది. తద్వారా ఆ కంపెనీ భారత్‌లో అడుగు పెట్టబోతోంది. ఈ ఏడాది మూడో త్రైమాసికంలో (అక్టోబర్-డిసెంబర్) ముంబయి, ఢిల్లీ, బెంగళూరునగరాలలో కార్ల విక్రయాన్ని ప్రారంభించేందుకు టెస్లా సన్నాహాలు చేస్తోంది. ఢిల్లీ, ముంబయి నగరాలలో సిబ్బంది నియామకాన్ని కూడా ప్రారంభించింది. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న భారత్‌లో కార్లకు భారీ మార్కెట్ ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు కూడా పెరుగుతున్నాయి. గత ఏడాది దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు 20 లక్షలు దాటాయి.

## భారీగా పెరిగిన పసిడి ధర.. లక్షకి అడుగు దూరంలో

లక్ష రూపాయలు. వన్ ల్యాక్ రుపీస్. తులం బంగారం కొనాలంటే లకారాన్ని దగ్గర పెట్టుకోవడానికి మానసికంగా సిద్ధంగా ఉండండి. ఎందుకంటే పసిడి ధర టాప్‌గేర్‌లో దూసుకుపోతోంది. ఇవాళ, రేపు కూడా ఈ గోల్డ్ ధరల షైనింగ్ పెరగబోతోంది? అంటూ మళ్లీ అలర్ట్ వచ్చేసింది.. అనుకున్నట్లుగానే బంగారం ధర లక్ష మార్కుకు చేరుకుంది. మార్కెట్‌లో గోల్డ్ రేట్స్ రన్ కొనసాగుతోంది.. సోమవారం ఏప్రిల్ 21 2025 నాడు కూడా బంగారం ధర భారీగా పెరిగింది.. దాదాపు రూ.950 మేర ధర పెరిగింది. హైదరాబాద్ లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం 10 గ్రాముల ధర రూ.99,500 కి చేరింది. దాదాపు 15 రోజుల్లోనే రూ.7,130 మేర ధర పెరిగింది. ఏప్రిల్ 7వ తేదీన 10 గ్రాములు రూ. 91,420 ఉండగా.. శనివారం 10 గ్రాములు రూ.98,550 చేరింది.. ఈ వారంలోనూ బంగారం ధర పెరిగే ఛాన్స్ ఉందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి.. 30న అక్షయ తృతీయకు లక్ష దాటొచ్చని అంచనా వేస్తున్నారు. బంగారం ఎడాపెడా పెరగడానికి ఒకే ఒక్క బాధ్యుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఒకవైపు సుంకాలతో బాదేస్తున్న ట్రంప్, మరోవైపు తమదేశంలోని సెంట్రల్‌బ్యాంక్‌ను కూడా టెన్షన్ పెడుతున్నారు. ట్రంప్ తీరుతో గోల్డ్‌పై పెట్టుబడికే ఇన్వెస్టర్లు మొగ్గుచూపుతున్నారు. బంగారం ధరలు ఇంకా పెరిగే ఛాన్స్ ఉందని మార్గెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.. ప్రస్తుత ధరలు ఎలా ఉన్నాయంటే



హైదరాబాద్ 24 క్యారెట్ల బంగారం ధర రూ.99వేల 500గా ఉంది. 22 క్యారెట్ల ధర 97510 గా ఉంది..విజయవాడలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99500, 22 క్యారెట్ల ధర 97510 గా ఉంది..ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.98,500గా ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,300 లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ.98,350గా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ.90,150గా ఉంది.కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 98,350, 22 క్యారెట్ల ధర 90,150 రూపాయలుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.98,350గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.90,150గా ఉంది. వెండి కిలో ధర కూడా రూ.1000 మేర పెరిగి లక్ష మార్కును దాటింది.

# ఓటమితో ఆరంభించి.. హ్యాట్రిక్ విజయాలతో 'ప్లే ఆఫ్స్' బరిలో!

ఐపీఎల్ చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగిన ముంబై ఇండియన్స్ 18వ ఎడిషన్‌లో అనూహ్యంగా పుంజుకుంది. వరుసగా రెండు ఓటములతో సీజన్‌ను ఆరంభించిన ముంబై.. ప్రత్యర్థుల భరతం పడుతోంది. ఒకదశలో అట్టడుగున నిలిచిన మాజీ ఛాంపియన్ ఇప్పుడు హ్యాట్రిక్ విజయాలతో ఆరో స్థానంలో కొనసాగుతోంది. టాపార్డర్, మిడిలార్డర్ చెలరేగుతుండడంతో హార్దిక్ పాండ్యా సేన ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. ఇదే జోరు చూపిస్తే ఈసారి ముంబై టైటిలో రేసుకు అర్హత సాధించడం ఖాయం అంటున్నారు విశ్లేషకులు. రోహిత్ శర్మ నేతృత్వంలో ఐదు టైటిళ్లు గెలుపొందిన ముంబై.. సీఎస్కే మాదిరిగానే ప్రతి సీజన్‌లోనూ ఫేవరెట్. కానీ, గత 13 ఏళ్లుగా ఆరంభ పోరులో ఓటమి చవిచూస్తున్న ముంబై ఆ తర్వాత ఫీనిక్స్ పక్షిలా దూసుకొచ్చింది. 2013 నుంచి ఇదే తీరు కొనసాగుతోంది. అయితే.. ప్రత్యర్థులను మట్టికరిపిస్తూ 2015, 2017, 2019, 2020లో ముంబై కప్పును ఎగరేసుకుపోయింది. 18వ ఎడిషన్‌లోనూ అదే సీన్ రిపీట్ అవుతోంది. మార్చి 23న చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో ఓడిపోయిన ముంబై.. ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్ చేతిలో 36 పరుగులతో పరాజయం పాలైంది. అయితే.. సొంతగడ్డపై పంజా విసిరిన పాండ్యా సేన డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతాను చిత్తు చేసింది. కానీ, మళ్లీ వరుసగా రెండు మ్యాచుల్లో ఆర్సీబీ, లక్నో సూపర్ జెయింట్స్‌పై చేతులెత్తేసింది. ఈ రెండు ఓటముల నుంచి తేరుకున్న ముంబై.. మళ్లీ విజయాల బాట పట్టింది. ఓటమెరుగని ఢిల్లీ క్యాపిటల్స్ కు ముచ్చెమటలు పట్టించి 12



పరుగులతో జయభేరి మోగించింది. ఆ తర్వాత వరుసగా సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నైలపై విక్టరీ కొట్టి ఆరో స్థానానికి ఎగబాకింది.

**సమిష్టిగా రాణిస్తూ..**

ముంబై పుంజుకోవడంలో ఓపెనర్లు రోహిత్ శర్మ, రియాన్ రికెల్టన్‌లు కీలక పాత్ర పోషించారు. శుభారంభాలు ఇస్తున్న ఈ ఇద్దరు మిడిలార్డర్‌పై ఒత్తిడి తగ్గిస్తున్నారు. హిట్‌మ్యాన్ 7 మ్యాచుల్లో 158 రన్స్ చేయగా.. రియాన్ 208 పరుగులతో రాణించాడు. సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, నమన్ ధిర్, హార్దిక్ పాండ్యాలు మెరుపు బ్యాటింగ్‌తో ప్రత్యర్థిని భయపెడుతున్నారు. గత మూడు మ్యాచుల్లో ముంబై పైచేయి సాధించడంలో పేసర్లు దీపక్ చాహర్, జస్ప్రీత్ బుమ్రా.. స్పిన్నర్ మిచెల్ శాంట్నర్‌ల కృషి ఎనలేనిది. కెప్టెన్ హార్దిక్ మిడిల్ ఓవర్లలో వికెట్ల వేట కొనసాగిస్తున్నాడు. ఇప్పటికే అతడు 11 వికెట్లు పడగొట్టాడు. ఇక డెత్ ఓవర్లలో బుమ్రా యార్కర్లతో బెంబేలెత్తిస్తుంటే.. శాంట్నర్ పొదుపుగా బౌలింగ్ చేస్తున్నాడు. వరుస విజయాలతో ఆత్మవిశ్వాసం కూడగట్టుకున్న ముంబై తర్వాతి పోరులో సన్‌రైజర్స్‌ను ఏప్రిల్ 23న ఢీ కొట్టనుంది.

## టాప్ గ్రేడ్‌లో రోహిత్, విరాట్..

## బీసీసీఐ కాంట్రాక్టు జాబితాలోకి అయ్యర్, ఇషాన్



న్యూఢిల్లీ: టీమిండియా క్రికెటర్ల వార్షిక కాంట్రాక్టు జాబితాను బీసీసీఐ ఇవాళ రిలీజ్ చేసింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు.. టాప్ కేటగిరీని రిటేన్ చేసుకున్నారు. 34 మందితో కూడిన కాంట్రాక్టు ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ విడుదల చేసింది. శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషణ కూడా కాంట్రాక్టు జాబితాలో ఉన్నారు. %ం గ్రేడ్ క్యాటగిరీలో మొత్తం నలుగురు క్రికెట్లు ఉన్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా ఆ లిస్టులో ఉన్నారు. %ూ%ం గ్రేడ్ ఆటగాళ్లకు రిటేన్ ఫీజు 7 కోట్లు చెల్లించనున్నారు. ఇక ఇటీవల చాంపియన్స్ ట్రోఫీలో హీరోగా నిలిచిన శ్రేయాస్ అయ్యర్.. మళ్లీ కాంట్రాక్టు జాబితాలో చోటు సంపాదించారు. అయితే అతనికి గ్రూపు బీలో స్థానం కల్పించారు. ఆ గ్రూపు ఆటగాళ్లకు మూడు కోట్లు చెల్లించనున్నారు. గత ఏడాది అయ్యర్‌ను కాంట్రాక్టు లిస్టును తొలగించారు. ఐపీఎల్ కోసం స్వదేశీ క్రికెట్‌ను ఆడకపోవడం వల్ల గత ఏడాది అయ్యర్‌ను ఆ జాబితా నుంచి తప్పించారు. ముంబై బ్యాటర్ ఇషాన్ కిషన్ కూడా గత ఏడాది ఇదే సమస్యను ఎదుర్కొన్నాడు. అయితే ఈ సారి అతనికి గ్రూపు సీ కేటగిరీలో చోటు కల్పించారు. గ్రూపు సీ క్యాటగిరీలో ఆటగాళ్ల కాంట్రాక్టు కింద కోటి ఇవ్వనున్నారు. గత ఏడాది గ్రూపు ఏ లో ఉన్న రిషబ్ పంత్ ఈసారి గ్రూపు ఏ కేటగిరీ లో చోటు దక్కించుకున్నాడు. రిటైర్ అయిన అశ్విన్ స్థానంలో పంత్‌కు అవకాశం ఇచ్చినట్లు తెలుస్తోంది. కేటగిరీ ఏ లో ఉన్న ఆటగాళ్లకు ఏడాదికి 5 కోట్లు ఇస్తారు. కేటగిరీ సీ లో అత్యధికంగా 19 మంది క్రికెటర్లు ఉన్నారు. ఆ కేటగిరీలో కొత్తగా చేరిన వారిలో హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

## స్పోర్ట్స్

## సప్పగా సాగుతున్న పాకిస్తాన్ సూపర్ లీగ్.. చెప్పుకోదగ్గ ప్రదర్శన ఒక్కటీ లేదు..!



ఐపీఎల్ 2025కు పోటీగా జరుగుతున్న పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో ఇప్పటివరకు ఒక్క చెప్పుకోదగ్గ ప్రదర్శన కూడా లేదు. ఆటగాళ్ల మెరుపులు లేకుండా దాయాది లీగ్ సప్పగా సాగుతుంది. ఏప్రిల్ 11న మొదలైన పీఎస్ఎల్ 2025లో నిన్నటికి (ఏప్రిల్ 20) పది మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఇందులో కేవలం ఒకే ఒక మ్యాచ్ కాస్త ఆసక్తిగా సాగింది. ఏప్రిల్ 12న జరిగిన సీజన్ మూడో మ్యాచ్‌లో ముల్తాన్ సుల్తాన్స్ నిర్దేశించిన 235 పరుగుల భారీ లక్ష్యాన్ని కరాచీ కింగ్స్ ఛేదించింది. ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల ఆటగాళ్లు తలో సెంచరీ (మహ్మద్ రి?జ్వాన్, జేమ్స్ విన్స్) నమోదు చేశారు. ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌ల్లో ఇదొక్క మ్యాచే కాస్త ఆసక్తికరంగా సాగింది. ఏప్రిల్ 14న జరిగిన సీజన్ ఐదో మ్యాచ్ కూడా కాస్త పర్వాలేదనిపించినప్పటికీ.. ఆ మ్యాచ్ పూర్తిగా ఏకపక్షంగా సాగింది. ఆ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇస్లామాబాద్ యునైటెడ్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ సూపర్ సెంచరీతో మెరిశాడు. అనంతరం పెషావర్ జల్మీ 244 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదిస్తూ.. 141 పరుగులకే కుప్పకూలింది. ఈ సీజన్ మొత్తంలో ఇవే కాస్త చెప్పుకోదగ్గ ప్రదర్శనలు. ఈ సీజన్‌లో 10 మ్యాచ్‌లు పూర్తయినా కేవలం? 14 హాఫ్ సెంచరీలు మాత్రమే నమోదయ్యాయి. బౌలర్లు కూడా అంతంతమాత్రంగానే ఉన్నారు. ఇస్లామాబాద్‌కు ఆడుతున్న విండీస్ బౌలర్ జేసన్ హోల్డర్ (11) ఒక్కడే ఈ సీజన్‌లో సక్సెఫుల్ బౌలర్ అనిపించుకున్నాడు. కరాచీ కింగ్స్ బౌలర్ హసన్ అలీ (10) పర్వాలేదనిపించాడు. పాకిస్తాన్‌లో ఫ్లాట్ పిచ్‌లు ఉన్నా బ్యాటర్లు రాణించలేకపోతున్నారు. 10 మ్యాచ్‌లు పూర్తయినా చెప్పుకోదగ్గ సిక్సర్లు కానీ బౌండరీలు కానీ నమోదు కాలేదు. ఇస్లామాబాద్ ఆటగాడు ఫర్హాన్ అత్యధిక సిక్సర్లు (11), అత్యధిక బౌండరీలు (25) కొట్టిన ఆటగాడిగా కొనసాగుతున్నాడు. పాక్ స్టార్ ఆటగాడు బాబర్ ఆజమ్ ఈ సీజన్‌లో దారుణంగా విఫల మవుతున్నాడు. బాబర్ 3 మ్యాచ్‌ల్లో కనీసం ఒక్కసారి కూడా రెండంకెల స్కోర్ చేయలేక పోయాడు. బౌలింగ్‌లో షాహీన్ అఫ్రిది (3 మ్యాచ్‌ల్లో 5 వికెట్లు) పర్వాలేదనిపించాడు. ఈ సీజన్‌లో జేమ్స్ విన్స్ మినహా విదేశీ ఆటగాళ్లు ఒక్కరు కూడా స్థాయి మేరకు రాణించడం లేదు. డేవిడ్ వార్నర్ లాంటి అనుభవజ్ఞుడు కూడా తేలిపోతున్నాడు. కొలిన్ మున్రో, టిమ్ సీఫర్ట్, సామ్ బిల్లింగ్స్, ఫిన్ అలెన్ లాంటి విధ్వంకర వీరులు కూడా అడపాదడపా ప్రదర్శనలకే పరిమితమవుతున్నారు. భారీ హిట్టర్‌గా పేరున్న రిలీ రొసో తడబడుతున్నాడు. లోకల్ హీరోలు సల్మాన్ అఘా, మహ్మద్ హరీస్, ఫకర్ జమాన్, సౌద్ షకీల్, ఉస్మాన్ ఖాన్, అబ్దుల్లా షఫీక్ అంచనాలకు తగ్గట్టుగా రాణించలేకపోతున్నారు.

మా కలం - సమాజహితం బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక





# బిగ్‌బాస్ ఫేం అమర్‌దీప్ కొత్త సినిమా షురూ

బిగ్‌బాస్ షోతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న నటుడు అమర్‌దీప్ చౌదరి కొత్త సినిమా 'సుమతీ శతకం' ఘనంగా ప్రారంభమైంది. సన్నీ లియోన్ నటించిన 'మందిర' చిత్రంతో విజయం సాధించిన విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో, కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంతో ఎం.ఎం. నాయుడు దర్శకుడిగా తొలి అడుగు వేస్తున్నారు. ఈ చిత్రంలో అమర్‌దీప్ చౌదరి, సైలీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా అమరావతిలోని వైకుంటపురం విలేజ్ టెంపుల్‌లో ఘనంగా ప్రారంభమైంది. ముహూర్తం కార్యక్రమంలో చిత్ర తారాగణం, సిబ్బందితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ముహూర్తం షాట్‌కు క్లాప్ కొట్టగా, వెన్నా సాంబశివారెడ్డి కెమెరా స్విచాన్ చేశారు. 'సుమతీ శతకం' కథను బండారు నాయుడు అందించగా, సుభాష్ ఆనంద్ సంగీతం సమకూరుస్తున్నారు. సినిమాటోగ్రఫీని హాల్‌స్వామి, ఎడిటింగ్‌ను సురేష్ విన్నకోట నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభం కానుందని నిర్మాతలు ప్రకటించారు.

# లోకల్ ట్రైన్‌లో ఆ హీరోయిన్‌కి చేదు అనుభవం.. ఏకంగా ముద్దే అడిగేశాడుగా..!

సినీ సెలబ్రిటీలు కూడా కొన్ని సార్లు విచిత్ర పరిస్థితులు ఎదుర్కొంటూ ఉంటారు. సోషల్ మీడియా ద్వారానో లేదంటే పలు ఇంటర్వ్యూలలోనో తమకి ఎదురైన చేదు అనుభవాల గురించి వివరిస్తూ ఉంటారు. నటి మాళవిక మోహనన్‌కి కూడా విచిత్ర పరిస్థితి ఎదురైందట. మాళవిక మోహన్ హిందీ, కన్నడతో సహా పలు భాషల్లో నటించారు. ముంబైలో పుట్టి పెరిగిన మాళవిక మోహన్, దక్షిణ భారతంలోనే ఎక్కువ అవకాశాలు పొందారు. ఇటీవల ఈ అమ్మడు హాట్ కామెంట్స్ చేస్తూ వార్తలలో నిలుస్తూ ఉన్నారు. ఓ ఇంటర్వ్యూలో దక్షిణ భారత సినిమా దర్శక నిర్మాతల ఆసక్తి గురించి మాట్లాడుతూ వారు నాభిపై ఎక్కువ ఫోకస్ పెడతారని, నాభిని జూమ్ చేసి చూపిస్తారని, క్లోజప్ షాట్‌లు తీస్తారని అది చాలా ఇబ్బందిగా ఉంటుందని పేర్కొంది. అలానే తనతో, తన స్నేహితులతో ఇబ్బందికరంగా ప్రవర్తించడం గురించి ఓపెన్ అయింది. ముంబయిలో ఓ రోజు రాత్రి నా స్నేహితులతో కలిసి లోకల్ ట్రైన్‌లో జర్నీ చేస్తుండగా, ఆ సమయంలో మేము కాకుండా ఆ కంపార్ట్‌మెంట్‌లో ఎవరు లేరు ..ఆ టైంలో ఓ వ్యక్తి అందులోకి వచ్చేందుకు యత్నించాడు. కంపార్ట్‌మెంట్ వద్ద ఉన్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అంటూ సైగలు చేయడంతో నేను, నా ఫ్రెండ్స్ భయపడ్డాం. మాకు ఏం చేయాలో అర్థం కాక వణికిపోయాం. దాదాపు 10 నిమిషాల తర్వాత వేరే స్టేషన్ రాగానే అక్కడ కొంతమంది ప్రయాణికులు మా కంపార్ట్‌మెంట్‌లో ఎక్కారు. అప్పుడు మేము ఊపిరి పీల్చుకున్నాం అని మాళవిక చెప్పుకొచ్చింది. 21 ఏళ్లకే హీరోయిన్‌గా కెరీర్ మొదలు పెట్టిన తాను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో లుక్స్ పరంగా విమర్శలు ఎదుర్కొన్నట్లు చెప్పుకొచ్చింది. తన తొలి సినిమా రిలీజ్ అయ్యాక చాలా సన్నగా ఉన్నానని ఎంతో మంది ట్రోల్ చేశారట. 'ఫస్ట్ సినిమా తర్వాత నా శరీరాకృతి ఎంతో మారింది. కొంచెం బొద్దుగా మారిన తర్వాత కూడా విమర్శించారు. దక్షిణాది చిత్రాల్లో కనిపించాలంటే అమ్మాయి కాస్త బొద్దుగా ఉండాలి. హీరోయిన్స్ బొడ్డు మీదే ఎక్కువగా ఫోకస్ పెడతారు అంటూ కామెంట్స్ చేసింది.. హీరోయిన్స్ కూడా బొడ్డు కనిపించేలా దిగిన ఫొటోలని సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు అంటూ మాళవిక కామెంట్స్ చేసింది. మాళవిక ప్రభాస్ లేటెస్ట్ మూవీ 'ది రాజాసాబ్'తో తెలుగులోకి ఎంట్రీ ఇస్తున్నారు.





# ఏడువారాల మొక్కు.. రెండోవారానికే సినిమా ఆఫర్.. ఈ గుడి చాలా పవర్‌ఫుల్

తొలి సినిమాతో హిట్టందుకోవడం కొందరికే సాధ్యమవుతుంది. కానీ ఈ బ్యూటీ ఏకంగా బ్లాక్ బస్టర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది. తనే కోర్ట్ మూవీ హీరోయిన్ శ్రీదేవి ఈ కాకినాడ పిల్ల సోషల్ మీడియాలో రీల్స్ చేసి ఫేమస్ అయింది. ఆ పాపులారిటీతోనే కోర్ట్ సినిమా నుంచి పిలుపొచ్చింది. ఆడిషన్‌లో సెలక్ట్ అవడంతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చింది.

ఆ గుడికి వెళ్లాకే..

అయితే కోనసీమ తిరుమలగా పిలుచుకునే వాడపల్లి వెంకటేశ్వరస్వామి గుడికి వెళ్లాకే తనకు కోర్ట్ సినిమా వచ్చిందంటోంది శ్రీదేవి. తాజాగా వాడపల్లి దేవాలయాన్ని సందర్శించి మొక్కులు కూడా సమర్పించుకుంది. ఆమె మాట్లాడుతూ.. మంచి సినిమా ఛాన్స్ రావాలని వాడపల్లి దేవుడిని కోరుకున్నాను. ఇందుకోసం ఏడువారాలపాటు ఆలయానికి వస్తానని మొక్కుకున్నాను.

ఈ గుడిలో అనుకున్నవన్నీ జరిగాయి

రెండోవారానికే నాకు కోర్ట్ సినిమా ఆఫర్ వచ్చింది. సినిమా కూడా చాలా పెద్ద హిట్టయింది. ఇప్పుడు ఏడువారాలు పూర్తయ్యాయి. ఒక పూజ చేయించుకునేందుకు ఆలయానికి వచ్చాను. ఇక్కడ ఏం అనుకున్నా నెరవేరుతుంది. నాకు చాలా మంచి జరిగింది. నేను కోరుకున్నవన్నీ జరిగాయి అని శ్రీదేవి చెప్పుకొచ్చింది. ఇంతకీ ఈ గుడి ఎక్కడుందంటే.. ఆంధ్రప్రదేశ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆత్రేయపురం మండలంలోని వాడపల్లిలో ఉంది.

# మారణహోమానికి సిద్ధమైన ఎన్టీఆర్

## జూనియర్ అభిమానులు ఫుల్ ఖుష్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాల కోసం అభిమానులు ఎంత ఆసక్తిగా ఎదురు చూస్తుంటారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్ హీరోగా పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకున్న ఎన్టీఆర్ ఆ తర్వాత వచ్చిన దేవర చిత్రంతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నాడు. దేవర తర్వాత ఎన్టీఆర్ ఏ హీరోతో సినిమా చేయనున్నాడు, షూటింగ్ ఎప్పుడు మొదలు పెడతాడు, ఎప్పుడు పూర్తి చేస్తాడు అనే అనుమానాలు అందరిలో ఉన్నాయి. ఇప్పుడు అభిమానుల ఆనందాన్ని రెట్టింపు చేసేందుకు యంగ్ టైగర్ ఏప్రిల్ 22 నుంచి కర్ణాటకలో జరగనున్న షూటింగ్ లో పాల్గొననున్నాడు. ఎన్టీఆర్ హైదరాబాద్ ను వదిలి కర్ణాటకకు వెళ్లాడు. కర్ణాటక వెళ్తూ ఎయిర్‌పోర్టులో తన నిర్మాతలతో మాట్లాడుతూ కనిపించాడు. ఆ సమయంలో ఎన్టీఆర్‌ని తమ కెమెరాలలో బంధించారు. ఎన్టీఆర్ లుక్ అయితే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గతంలో ఎన్నడు లేనంత సన్నగా , స్టైలిష్ గా కనిపిస్తున్నాడు. జాకెట్ లాంటి షర్ట్, కళ్లకు అద్దాలు పెట్టుకుని తన లుక్‌తో ఆకట్టుకున్నాడు ఎన్టీఆర్. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఎన్టీఆర్– ప్రశాంత్ నీల్ చిత్రం తెరకెక్కుతుండగా, ఈ సినిమాలో ఎన్టీఆర్ ను నీల్ చాలా కొత్తగా ప్రెజెంట్ చేయాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ సినిమా ఆడియన్స్ కు నెక్స్ట్ లెవెల్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుందని చిత్ర యూనిట్ చెప్తోంది. ఇటీవల ఈ హై ఓల్టేజ్ యాక్షన్ మూవీ చిత్రీకరణ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో మొదలైంది. ఈ క్రేజీ మూవీ సెట్స్‌లోకి ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు అడుగు పెడతాడా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు ఆ సమయం వచ్చేసింది. ఎన్టీఆర్ సెట్స్ లో అడుగుపెట్టబోతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేస్తూ.. మారణహోమానికి ముందు ప్రశాంతత.. అంటూ ఎన్టీఆర్ షూటింగ్ కోసం స్టార్ట్ అయిన వీడియోను షేర్ చేసింది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లలో నవీన్ యెర్నేని, రవిశంకర్, నందమూరి కళ్యాణ్ రామ్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బ్లాక్ బస్టర్ హిట్స్‌ను తెరకెక్కించిన ప్రశాంత్ నీల్ యూనిక్ మాస్ విజన్‌తో ఎన్టీఆర్‌ను సరికొత్త మాస్ అవతార్‌లో చూపించబోతున్నారు. ఇది సినీ ఇండస్ట్రీలో సరికొత్త మైలురాయిని సృష్టించనుందని అంటున్నారు.